
కథ

# శ్రీమాన్ యమ్మెన్సీ గారు

సింహప్రసాద్





ఫ్రిజ్‌లోంచి బీరకాయల్ని బయటకు తీసి వాటి వంక అనుమానంగా చూసింది రమ.

అక్కడక్కడా తెల్ల చుక్కలు, కనీ కనిపించని తెల్లగీతలూ కనిపించాయి.

పెదవి విరిచి వాటిని లోపల పెట్టేసింది. మరో అరలోంచి గోంగూర తీయబోయి కరెంటు షాక్ కొట్టినట్లు గబుక్కున వదిలేసి డోర్ వేసేసింది.

వక్షం మీద చెయ్యేసుకొని తడుముకొని మరు క్షణం బాత్‌రూంలోకి పరిగెత్తింది. జాకెట్ హుక్స్ తీసేసి రొమ్ముల్ని నొక్కుకొని చూసుకుంది. గడ్డల్లాంటివేమీ తగల్లేదు. 'థాంక్‌గాడ్' అనుకొని గాఢంగా నిట్టూర్చింది. మధ్యాహ్నం టీవీలో ప్రత్యేక వార్తా కథనం చూసినప్పటినించీ ఆమెకి ఒకటే భయంగా, ఆందోళనగా వుంది. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ అధికంగా రావడానికి ముఖ్య కారణం ఆకుకూరలు, కాయగూరలేనట. అపరిశుభ్ర పరిసరాల్లో మొక్కల్ని పెంచడం, కలుషిత నీరు పొయ్యడం, విపరీతమైన ఎరువులు, పురుగులు మందులూ వాడడం కారణమట! అంతేకాక వాటిని సరైన పద్ధతుల్లో సరిగ్గా కడగకపోవడం, లోపభూయిష్టమైన స్టోరేజ్ విధానం మరో కారణమట. గాలి తేమ వగైరాల ద్వారా కొన్ని రోగకారక వైరస్‌లు వాటిల్లో చేరుతున్నాయట! ఈ సంగతులన్నీ విదేశీ శాస్త్రవేత్తలు టీవీలో చెప్పారు. ఆ కార్యక్రమం చూసినప్పటినుంచీ రమ మనస్సు మనసులో లేదు. కాయగూరలు మానేసి ఇంకేం తింటాం? చేపలూ మాంసం ఎన్నాళ్లు తినగలం? వాటిల్లో మాత్రం రోగకారకాలు లేవనెలా చెప్పగలం?

ఏమిటోరా దేవుడా? తినడానికి లేక ఇదివరకు బాధపడ్డాం. ఇప్పుడు తినలేక బాధపడుతున్నాం. కింకర్తవ్యం?

గడియారం పిట్టలా కూసింది.

మైగాడ్! పిల్లలు కాన్వెంటు నుంచి వచ్చే టైమయ్యింది. వాళ్లకి టిఫిన్ కూడా చెయ్యలేదు. చీరకొంగు బొడ్లో దోపుకుందల్లా ఇప్పుడింకేం చేస్తాంలే? అనుకొని ఫోన్ అందుకుంది.

''టూ చికెన్ బర్గర్స్.... హోం డెలివరీ...అడ్రస్....''

''సారీ మేడమ్.... మినిమమ్ ఆర్డర్ త్రీ...''

''ఇది వరకు ఇచ్చేవారుగా''

''ఈ ఫస్ట్ నుంచి రూల్ మారింది మేడమ్.''

''సరే అయితే మూడు పంపు....'' అడ్రస్ చెప్పింది.

ఏదో గుర్తుకు వచ్చినట్లు మరో నెంబర్‌కి డయల్ చేసి సోఫాలో కూర్చుంది.

''హాయ్ మృణాళినీ...''

''హాయ్! ఏమిటి విశేషాలు?''

''కొత్తవేం లేవు గాని మధ్యాహ్నం టీవీ చూశావా?''

''అంత భాగ్యం ఎక్కడిదీ? ఐపాడ్ కూడా పెట్టుకోనివ్వడం లేదు మా బాస్ పీనుగ''

''మీ ఆఫీసులో ఇంటర్నల్ కెమేరాలు ఫిక్స్ చేశారా? చచ్చేం!''

''అందుకే నీలాగా హోం నుంచి వర్కు చేసే జాబ్ కోసం చూస్తున్నా.''

''సరిపోయింది. ఆయన టైం వేరు. నా టైం వేరు. పిల్లల టైం వేరు. సరిగ్గా నిద్ర పోవడానికి కూడా టైముండడం లేదంటే నమ్ము.''

''రోలొచ్చి మద్దెలతో చెప్పుకున్నట్లుంది కానీ సంగతేమిటో చెప్పు''

''న్యూస్ ఛానల్ చూశావేమోనని...''

''ఏం? మళ్లీ బాంబులు దొరికాయా?''

''అవైతే ఫర్లేదు. ఒక్కసారే పీడవిరగడవుతుంది. ఇదంతకన్నా ప్రమాదమే. కూరగాయలు తినడం వల్ల రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలెక్కువున్నాయట.''

''నీ మొహం నాన్‌వెజ్ కన్నా వెజ్ ఆరోగ్యానికి మంచిది. మన పూర్వీకులు శాకాహారం బెస్ట్ అన్నారు తెలుసా?''

''ఇప్పుడదే కొంప ముంచుతోందే. రొమ్ము క్యాన్సర్లు మన దేశంలో ఎక్కువంట'' గొంతు తగ్గించి చెప్పింది.

''బాబోయ్ నిజమా!''

''సైంటిస్టులు రుజువు చేసార్ట! ఇంకే గడ్డి తినాలో తెలియడం లేదు. అవునూ గడ్డి కూడా వెజ్జే కదా!''

''అంతా అయోమయంగా వుందే బాబూ. ఇదివరకు సిగరెట్లు కాలిస్తే, మందు తాగితే క్యాన్సర్ వస్తుందనేవారు. ఇప్పుడేం చేసినా, చెయ్యకపోయినా క్యాన్సర్ వస్తుందంటున్నారు.



ఎంత కలికాలమైనా మరీ ఇంత దారుణమా!''

''పాపం సైంటిస్టులేం చేస్తారే. ఫలితాలిలా వున్నాయి మరి. వుంటానే...''

గుండెల్లో బరువు కొంచెంగా తగ్గినట్టనిపించింది రమకి.

''ఊరికే బెంబేలు పడడం అనవసరం. ఏదో దారి దొరక్కపోదు. ప్రజా సంక్షేమమే నా ఏకైక ఎజెండా అని చెప్పి గెలిచిన ముఖ్యమంత్రి వున్నారు. ఆయన ప్రభుత్వం వుంది. ఆ పైన భగవంతుడున్నాడు''అని ధైర్యం చెప్పుకుంది.

టైము చూసి హడావుడిగా డోర్ లాక్ చేసి రోడ్డుమీదకెళ్లింది. స్కూలు బస్సు వచ్చేసరికి పేరెంట్స్‌గానీ, గార్డియన్స్ గానీ బస్టాండులో రెడీగా వుండాలన్నది ఆమె పిల్లలు చదువుతున్న ఇంటర్నేషనల్ స్కూల్ వాడి రూల్. లేకపోతే పిల్లల్ని దించకుండా తీసుకుపోతారు. అప్పుడిక స్కూలుకు వెళ్లి పిల్లల్ని తెచ్చుకోవాలి. అధికమైన కిడ్నాపుల నుంచి రక్షణ కోసం చేసిన ఏర్పాటన్నమాట.

ఏసీ బస్సులోంచి పిల్లలు దిగారు. వాళ్లతో కబుర్లు చెబుతూ ఇంటికి తీసుకెళ్లింది. సంబరంగా బర్గర్లు తిని హోంవర్క్‌లో పడ్డారు. త్వరగా హోంవర్క్ ముగించుకొని 'పోగో' ఛానల్లో మునిగిపోవాలని వారి ఆరాటం!

కంప్యూటర్ మెయిల్ చెక్ చేసుకుంటున్నదల్లా ఒక మెయిల్ చూసి ఉలిక్కిపడింది.

ఓపెన్ చేసింది.

'బివేర్! ఇండియన్ వెజిటబుల్స్ ఆర్ రూట్ కాజాఫ్ బ్రెస్ట్ క్యాన్సర్!' అదిరిపడింది. ఉద్విగ్నంగా చదివింది. టీవీలో చెప్పిందే మరిన్ని ఉదాహరణలతో సాధికారంగా...! ముచ్చెమటలు పోసాయి. నిస్త్రాణగా కుర్చీలో వెనక్కి వాలింది. తనకేమైనా ఫర్లేదు. పిల్లలకేమైనా అయితే... ఇద్దరూ ఆడపిల్లలే...!

'భగవంతుడా! ఆడవాళ్లంటే నీకెందుకింత శిక్ష?' మూగగా ప్రశ్నించింది. ఇంతలో సెల్ మోగడంతో కన్నీళ్లు తుడుచుకుంటూ దాన్నందుకుంది.

లైన్లో సుధాసుబ్రహ్మణ్యం.

''రమా! సిబ్లింగ్ డేకి మా బ్రదర్‌కి మంచి గిఫ్టు పంపాలి. నువ్వేమైనా సజెస్ట్ చెయ్యవే.''

''సిబ్లింగ్ డే? ఇదెప్పుడు ఊడిపడిందే?''

''నీకింకా తెలియదా? బజారుకెళ్లి చూడు. బోల్డు కార్డులు, గిఫ్టులు, స్వీట్లు...బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఒకరినొకరు గుర్తు చేసుకోవడానికి...''

''ఏడాదికోసారి గుర్తు చేసుకొని పలకరించుకుంటే చాలన్నమాట. ఏవి తల్లీ నిరుడు కురిసిన ప్రేమాభిమానాలు!''

''కవిత్వం సంగతలా వుంచు. ఈ దారుణం విన్నావా? కూరగాయలు తింటే బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుందట!''

''నీకెవరు చెప్పారు?''

''అంజలి. తనకి మృణాళిని ఫ్రెండ్ చెప్పిందట.''

''మృణాళినికి నేను చెప్పాను కానీ అసలు న్యూస్ ఏమిటంటే కూరగాయలు తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశముందిట. అంతే కానీ ఇలా తినగానే అందరికీ అలా వచ్చేస్తుందని కాదు.''

''ఏమో మరి. అంజలి అలాగే చెప్పింది. మా వారితో డిస్కస్ చేసాను. ఇక నుంచి మాంసాహారమే తిందామన్నారు. సీ ఫుడ్ అంటే ఆయనకి ప్రాణం.''

''సరేనే... బై... పిల్లలు గొడవపడుతున్నారు.''

రిమోట్ కోసం కొట్టుకుంటున్న పిల్లల్ని విడదీసి సర్ది చెప్పింది. 'పోగో'లోని పిల్లల పిచ్చి పనులు చూడడంలో నిమగ్నమైపోయారు వాళ్లు.

నిట్టూర్చి ఫ్రిజ్‌లోంచి ఎగ్స్ తీసి వంట పనిలో పడింది రమ. పిల్లలు టీవీ చూస్తూనే భోంచేసి నిద్రపోయారు. కంప్యూటర్ ముందు కూర్చుంది రమ. మరుక్షణం ఆఫీసు వర్కులో లీనమైపోయింది.

వీకెండ్‌కి వర్కు పూర్తి చేసి అప్పగించాలన్నాడు టీమ్ లీడర్. డెడ్ లైన్ సమీపించిందంటూ రోజూ మెయిల్ పెట్టి పరుగెత్తిస్తున్నాడు మరి! వెన్నెముక



## కొత్త ఇన్నింగ్స్

పెళ్లయ్యాక వెండితెరపై అంతగా కన్పించని సిమ్రాన్ ఇప్పుడు బుల్లితెరపై ప్రత్యక్షం కానుంది. తాజాగా జయా టీవీ రూపొందించబోయే ఓ కొత్త ప్రోగ్రాంలో ఈమె నటించడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈమెతో పాటూ మరికొంతమంది సినీతారలు ఈ ప్రాజెక్టులో భాగ స్వాములు కానున్నారని కూడా వినికిడి. 12 కథలతో ఈ ప్రోగ్రాం ప్రతి నెలా ప్రసారం కానుంది. దీనికి 'సిమ్రాన్ కుట్టి కథైగల్' అనే నామకరణం కూడా చేసేశారు.

నొప్పిగా అనిపించి వెనక్కి విరుచుకొని రెండు క్షణాలు రిలాక్స్ అయ్యింది. ఓసారి డాక్టర్ చేత చెకప్ చేయించుకోవాలి. అనుకుంటూ తలతిప్పి టైం చూసింది.

రాత్రి పన్నెండున్నర....

ఆనంద్ ఇంకా రాలేదేమిటి చెప్మా?

కాలింగ్ బెల్ మోగడంతో వెళ్లి తీసింది. ఆనంద్ వచ్చి నీరసంగా సోఫాలో కూలబడ్డాడు.

''ట్రాఫిక్ హెవీగా వుందా?'' మంచి నీళ్లందిస్తూ అడిగింది.

''డే కన్నా నైట్ ట్రాఫిక్ ఎక్కువైపోయింది. డ్రైవింగ్ చెయ్యడం నరకమైపోతోంది.''

''జీతం లక్ష అని మురిసిపోయాం కాని ట్వల్వ్ టు ట్వల్వ్ పిండేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ కాదు స్లో పాయిజన్!''

''పొల్యూషనూ పాయిజనే''

''పాయిజనంటే గుర్తొచ్చింది. మధ్యాహ్నం సెన్సేషనల్ న్యూస్ వచ్చింది...''

''మిడ్‌టర్మ్ ఎలక్షన్స్ గురించా? ఛస్తేరావు. గెలుస్తామన్న నమ్మకం ఏ పార్టీకి లేదు.''

''పాలిటిక్స్ ఎవరిక్కావాలి? వెజిటబుల్స్ తింటే క్యాన్సర్ వస్తుందట.''

బిగ్గరగా నవ్వాడు. ''తినకుండా ఏం చేయాలట? రసం తీసుకొని తాగాలా?''

''వేళాకోళం కాదు బీ సీరియస్''

''ఒకే చూడు రమా! ఇది పోటీ ప్రపంచం. ప్రతి వాళ్లు మిగతా వారికన్నా తమ సరుకే బెస్ట్ అని ప్రచారంతో నమ్మించి కొనిపిస్తారు. ఇవన్నీ బిజినెస్ టాక్టీస్ యార్.''

''క్యాన్సర్ వస్తుందంటున్నది సైంటిస్టులు. అందులో బిజినెస్ ఏముంది చెప్పు?''

''రోగాలు, టెస్టులు, ప్రిస్క్రిప్షన్లు, మందులు, ఆపరేషన్లు ఇవన్నీ అంతా బిజినెస్ మైడియర్ రమా.''

విసుగ్గా ముఖం పెట్టుకుంది. ''నీకు షేర్లు, బిజినెస్సు తప్ప ఇంకేం పట్టవా?''

''అయ్యో రమా- సారీ రా- ఒకప్పుడు కూరగాయలు నెత్తిన తట్టల్లో పెట్టుకొని తోపుడు బండ్ల మీద పెట్టుకొని అమ్మేవారు. తర్వాత దుకాణాలు వెలిశాయి. రైతు బజార్లు వచ్చేసరికి వాటి రంగు వెలిసిపోయింది. రిలయన్స్ ఫ్రెష్, హెరిటేజ్ ఫ్రెష్, వగైరా కార్పొరేట్ జెయింట్స్ రంగప్రవేశం చేసేసరికి రైతుబజార్లు వెలవెలపోయాయి. ఇప్పుడింక విదేశాల వాళ్లు వస్తారు. ఇప్పుడీ ఫ్రెష్‌లు వడలిపోతాయి. అంతా క్వాలిటీ హెల్త్ అంటూ గోల చేస్తారు కానీ, అసలు రహస్యం లాభాలు గుంజడమే.''

''అయితే పరిశోధనల గురించీ, వార్తల గురించీ పట్టించుకోనక్కర్లేదంటావ్.''

''నిక్షేపంగా..''

అతడంత గట్టిగా ధీమాగా చెప్పేసరికి రమకెంతో నిశ్చింతగా అనిపించింది. అయినా కాయగూరల్ని వండేటప్పుడు సన్నని వణుకు తప్పడం లేదు. అందుకే ఎక్కువగా కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పులతో మోహం మొత్తేస్తోంది. పది రోజులు గడిచాయో లేదో ఒక రోజున 'రమా' అంటూ కంగారుగా పిలిచాడు ఆనంద్.

ఏమయ్యిందంటూ వచ్చిందామె.

పాలిపోయిన మొహంతో పేపర్లోకి చూపిస్తూ అన్నాడు ''ఈ ఆర్టికల్ చూడు''

గబగబా చదివింది.

కాయగూరలు పండించే రైతులు వాడుతున్న పురుగు మందుల్లో తక్కువ మోతాదులే అయినా ఒక రకమైన విషపదార్థాలున్నాయట. అవి పురుషుల పుంసత్వం మీద ముఖ్యంగా స్తంభన శక్తి మీద దుష్ప్రభావం చూపిస్తాయట. నలభై దాటిన వారిలో ఆ ప్రభావం బలీయంగా వుంటుందట. అందువల్లే నడివయస్సు భారతీయుల్లో లైంగిక వాంఛ సన్నగిల్లిపోతోందని ఒక సర్వేలో వెల్లడైందిట!

''ఇది నిజమేనంటారా?''

''నిజం కాకపోతే మంచిదే. ఒక వేళ నిజమే అయితే...?''

''అంత ఎఫెక్టు వుంటుందంటారా?''

''ఏం చెబుతాం? మొక్కలు త్వరగా ఎదగడానికి త్వరగా కాపుకి రావడానికి ఎన్నో రకాల ఎరువులు వాడుతున్నారు. పురుగులు పట్టకుండా రకరకాల మందులు స్ప్రే చేస్తున్నారు. అవేవీ వాడకుండా పండిస్తున్నామని చెబుతున్నా ఉత్పత్తుల్ని కొంటున్నామనుకో. అయినా ఏం చెప్పగలం? ఏపుట్టలో ఏ పాముందో?''

''ఇదివరకు మసూరి బియ్యమా? స్వర్ణ బియ్యమా? అని చూసేవాళ్లం. ఇప్పుడన్నీ బ్రాండెడ్ మయమైపోయాయి. బియ్యమూ, పంచదార, ఉప్పు, పప్పులూ, పాలు, నీరూ అన్నీ బ్రాండ్లే. మళ్లీ వాటిల్లో విదేశీ రకాలు!''

'బిజినెస్‌లో ఇవన్నీ సాధారణమేలే. ఏమైనా జాగ్రత్తగా వుండడమే మంచిది. నిప్పు లేకుండా పొగ రాదు కదా. వెజిటబుల్స్‌ని తగ్గిద్దాం.''

తలూపిందామె.

మరో వారానికి వివిధ నగరాల్లో ప్రజారోగ్య రక్షణ సంఘాలు ఏర్పడ్డాయని టీవీలో చూసి ఆశ్చర్యపోయింది రమ. ఆందోళనతో కూడిన ఆసక్తి పెరిగింది. ''బజార్లలో ఎలాంటి ప్యాకింగ్ చేయకుండా కూరగాయల్ని అమ్మడాన్ని నిషేధించాలి! ఏ రకమైన పురుగుమందులూ ఉపయోగించకుండా రైతుల్ని కట్టడి చెయ్యాలి! పరిశుభ్రమైన వాతావరణంలో కాయగూరలు పండించేలా ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలి! శుచీశుభ్రత పాటిస్తూ నాణ్యమైన ప్యాకింగ్‌లలో కాయగూరల్ని అమ్మేలా వ్యాపారుల్ని నియంత్రించాలి!'' ఇవీ ఆ సంఘం డిమాండ్లు.

సంఘసభ్యులు కొద్దిమందే. వారి సభల్లో, ప్రదర్శనల్లో పాల్గొంటున్న వారూ కొద్దిమందే. కాని వారి కార్యకలాపాలకి విపరీతమైన పబ్లిసిటీ లభించడమే అర్థంకాకుండా వుందామెకి.

జెఎన్‌టియులో 'ఆరోగ్యం మీద కాయగూరల విషప్రభావం' అన్న అంశం మీద నిర్వహిస్తోన్న సెమినార్‌ని ఓ ఛానల్ వారు ప్రత్యక్షప్రసారం చేస్తున్నారు. పనులన్నీ పక్కన పెట్టి టీవీకి అతుక్కుపోయింది రమ. సెమినార్‌లో దేశవిదేశాల మేధావులు పాల్గొన్నారు. వారంతా కూడా మన దేశంలోని లీన్‌హైజెనిక్ పరిస్థితుల్లో పండించి నిల్వచేసే, పంపిణీ చేసే పద్ధతుల్ని తూర్పారా పట్టారు. తక్షణం తగిన చర్యలు తీసుకొని ప్రజారోగ్యం కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సెమినార్ పూర్తయిన వెంటనే రాష్ట్రంలోని వివిధ ఫ్రెష్ షాపుల్లో మాల్స్‌లోని కూరగాయల్ని చూపించిందా

## నమితోత్సాహం

సినిమాల్లో పడి తమ చదువులకి ఎగనామం పెట్టే నటీనటులు మనకి మామూలే. అయితే కోలీవుడ్, టాలీవుడ్‌లో నటనలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నటి నమిత. మొదట్లో గ్లామర్ తారగా గుర్తింపు తెచ్చుకున్న నమిత ఇప్పుడు ఐటెం సాంగ్స్‌తోనూ తన సత్తాని నిరూపించుకుంటోంది. ఇది ఆమె గురించి ఒక వైపు. మరో వైపున ఆలోచిస్తే ఆమె ఇంగ్లీష్ లిటరేచర్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది. ఆ ఇంగ్లీష్ పరిజ్ఞానంతో ముంబైలోని యాక్టింగ్ స్కూల్‌లో తరగతులు కూడా నిర్వహిస్తోంది. తనకున్న బిజీ షెడ్యూల్‌లో సైతం ఆమె తన నటనతో పాటు నటన పట్ల ఆసక్తి ఉన్నవారికి తర్ఫీదునిస్తూ తనకంటూ గుర్తింపుని తెచ్చుకుంటోంది.



ఛానల్. వాటిల్లో వడలిన, పాడైన, కుళ్లిన కూరగాయల ప్యాకెట్లని, వాటిల్లోని విషక్రిముల్ని, రోగ జీవుల్ని భూతద్దంలో చూపించాయి.

రమకు ఒళ్లు గగుర్పొడిచిందొక్కసారే!

వెంటనే భర్తకు ఫోన్ చేసింది.

''వెజిటబుల్స్ పరిస్థితి దారుణంగా వుంది.''

''కావొచ్చు. కానీ చూపించిందంతా నిజం కావొచ్చు... కాకపోవచ్చు. మీడియా రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది రమా...''

''నువ్వు ఎన్నయినా చెప్పు ఇక నుంచి మన పిల్లలకి కాయగూరలు వండి పెట్టనే పెట్టను. వాళ్ల ఆరోగ్యమే నాకు ముఖ్యం దట్సాల్.''

మర్నాటికి పప్పు ధాన్యాలు, మాంసాహారం ధాన్యాలు ఆకాశానికి పెరిగాయి. ఇద్దరు ఆడవాళ్లు కలిసిన ప్రతీచోటా అదే చర్చ. అందరిలోనూ భయాందోళనలే! భవిష్యత్ ఎన్నికల్లో కూరగాయలు అధికార పార్టీ విజయావకాశాల్ని దారుణంగా దెబ్బతీయనున్నాయని గూఢచార వర్గాలు రహస్య నివేదిక అందించినట్లు వార్తలు గుప్పుమన్నాయి. దాన్నే అస్త్రంగా అందుకొని ఆందోళనకి దిగాయి ప్రతి పక్షాలు. గతంలో ఉల్లి దెబ్బ చూపించారు. ఇప్పుడు కాయగూరల దెబ్బ చూపించిందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆరోగ్యకరమైన కాయగూరల్ని చౌక దుకాణాల ద్వారా ఇంటింటికీ సరఫరా చేస్తామన్నారు.

ప్రభుత్వం ఒళ్లు విరుచుకుంది.

కాయగూరల పంటల మీద, 'ఫ్రెష్' దుకాణాల మీద నిఘా పెంచింది. రైతులు ఎరువులు, పురుగుల మందులు వాడకుండా నిషేధం విధించింది. కాయగూరలు పండించే రైతులు, అమ్మే షాపులూ ప్రత్యేక లైసెన్సులు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తనిఖీ బృందాలను ఏర్పాటు చేసింది. పట్నం ప్రజల్లో భయాందోళనలు అధికమై కూరగాయల జోలికి వెళ్లడం మానుకున్నారు. పల్లెల్లో మాత్రం జంకూ గొంకూ లేకుండా తింటున్నారు. 'తాతలు తినలేదా? తండ్రులు తినలేదా? అలాగే మేమూ తింటాం. నుదుట ఎలా రాసిపెట్టి వుంటే అలా జరుగుతుంది.!' అంటున్నారు మీడియా ప్రతినిధుల్తో.

'ఈ పల్లెజనం మారరు'అనుకుంది రమ. వాళ్లకెప్పుడు చైతన్యం వస్తుందో ఏమో అని కూడా అనుకుంది. ఇంతలో ముఖ్యమంత్రి చింకి చేటంత మొహంతో టీవీ స్క్రీన్ మీద ప్రత్యక్షమయ్యారు.

విప్పారిన నేత్రాలతో చూసిందామె.

''ప్రజల ఆరోగ్య రక్షణే మా ప్రభుత్వ ఏకైక లక్ష్యం. అందుకనే అమెరికాకు చెందిన స్టార్స్ అండ్ లైన్స్ సంస్థతో చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాం. ఆ సంస్థ ఐదు వేల కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని పది ప్రముఖ నగరాల్లో గ్రీన్ హౌసెస్ ద్వారా పవిత్రమైన కూరగాయల్ని పండించి పంపిణీ చేస్తుంది. ఇందు నిమిత్తం ప్రభుత్వం ఆ సంస్థకి పది నగరాల్లో వెయ్యేసి ఎకరాలు చొప్పున కేటాయిస్తుంది. విమానాశ్రయాల కోసం మరో అయిదొందల ఎకరాలు ఇవ్వడం జరుగుతుంది. భూములు కోల్పోయిన రైతులందరికీ ఈ సంస్థలో ఉద్యోగాలు ఇవ్వడానికి హామీ తీసుకోవడం జరిగింది...''

''కాయగూరలు పండించడానికీ, విమానాశ్రయాలకీ సంబంధం ఏమిటి? కాయగూరల్ని విమానాల్లో ఊరూరుకి సరఫరా చేస్తారా?'' ఆనంద్‌కి అన్నం వడ్డిస్తూ అడిగింది రమ.

''బహుశా ఆ సంస్థ ఫార్మింగ్‌ని అవుట్ సోర్సింగ్ చేస్తుందేమో?''

''కోట్లతో వ్యాపారం చేసే ఆ సంస్థకి ఇన్ని వేల ఎకరాల భూమి ఉచితంగా ఇవ్వడం అవసరమా? కనీసం తక్కువ ధరకి అమ్మాలని షరతు పెట్టినా బావుండును.''

''అదేమో కానీ అలా ఇస్తేనే వాళ్లు మన రాష్ట్రానికి వస్తామన్నారట. మిగతా రాష్ట్రాల వాళ్లు పోటీ పడ్డారేమో మరి!''

''మరైతే వాళ్లొచ్చి కాయగూరలు పండించే వరకూ మనం ఇలా మాడాల్సిందేనా?''

''సీఎం ప్రసంగం పూర్తిగా వినలేదా? ఈలోగా ఆ సంస్థ ఇతర దేశాల్నుంచి దిగుమతి చేసుకొని అమ్ముతుందిట.''

''పోనీ లెండి. గుడ్డిలో మెల్ల. పిల్లల ఆరోగ్యాలు బాగుంటే అంతే చాలు!''

మరి పదిరోజులకే స్టార్స్ అండ్ లైన్స్ సంస్థ తమ సరకు 'ఫ్యూచర్ వెజ్' గురించి ప్రచారం ప్రారంభించింది. ఓ టీవీ యాడ్‌లో ఒక పడుచు రోడ్డు పక్కన ఎగురుతూ వుంటుంది. ఆమె వక్షం ఎగిరెగిరి పడుతూ వుంటుంది. అంతా నోరెళ్లి బెట్టి చూస్తుంటారు. ఒక యువకుడు ఛాతీ పొంగించి ఆమె భుజం మీద చెయ్యేసి 'మై వైఫ్' అంటాడు గర్వంగా. ఆమె అతడి నడుం చుట్టూ చెయ్యేసి 'మై హజ్బెండ్' అంటుంది. ఇద్దరూచెరో చెయ్యి చాపి 'అవర్ ఫుడ్' అంటారు. వారి చేతుల్లో 'ప్యూర్ వెజ్' కాయగూరల ప్యాకెట్లు వుంటాయి!

న్యూస్ పేపర్ పేజీ అంతా ఆక్రమించి హ్యాపీగా నవ్వుతూ వుంటుంది ఓ కుటుంబం. 'మా ఆరోగ్య రహస్యం ప్యూర్ వెజ్' అంటారంతా ముక్త కంఠంతో. ఇలాగే ఎన్నో ప్రకటనలు, హోర్డింగులు, యాడ్ ఫిలిమ్స్! 'ప్యూర్‌వెజ్' మాల్స్‌లోనే కాకుండా వీధి వీధినా అమ్మే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక కాయగూరల కోసం ప్రత్యేకంగా బజారుకెళ్లాల్సిన పని తప్పింది సంబరంగా చెప్పింది రమ భర్తతో.

ఇంతలో ఆమె సెల్ మోగింది.

మెస్సేజ్ చెక్ చేసింది.

'ప్యూర్ వెజ్ వాళ్లు మన చౌరస్తాలోకొచ్చారట. వచ్చి కొనుక్కొమ్మని మెస్సేజ్ ఇచ్చారు'' ఆనందపడిపోతూ చెప్పింది.

''ఇంకేం వెళ్లి పట్రా''

సంచీ సజ్జా పట్టుకెళ్లింది రమ.

నాలుగురోడ్ల కూడలిలో ఆగి వుంది 'ప్యూర్‌వెజ్' బండి. పూర్వకాలపు తోపుడు బండిని డెకరేట్ చేసి మోటార్ అమర్చినట్లుగా వుంది. అమ్మే అతను సూట్, టై ధరించి వున్నాడు.

ఆమెని చూడగానే 'వెల్కం మేడమ్'అన్నాడు వంగి మరీ.

రకరకాల ప్యాకెట్లలో వున్నాయి కాయగూరలు. ఒక్కొక్కటీ తీసి వాటి మీది రేట్లు చూసింది.

వంకాయలు కిలో ఎనభై. బీరకాయలు కిలో తొంభై, టమోటాలు కిలో డెబ్బై.

కళ్లు తిరుగుతున్నట్లుగా అనిపించి 'వాటర్'అంది.

''హాఫ్ లీటరు ప్యూర్ వాటర్ ఫార్టీ రూపీస్ ఓన్లీ''

★